విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



అపరిష్కృతంగా వున్న చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు వీవర్స్ జిల్లాలోని చేనేత సామాజిక వర్గాలకు చెందిన అన్ని కుల సంఘాలు, చేనేత కార్మిక సంఘాలు భాగస్వామిగా పాల్గొన్నారు. చేనేత వృత్తి పరిరక్షణ గిట్టుబాటు కూలి కొరకు ప్రభుత్వంతో ప్రాతినిధ్యం చేయాలని డిమాండ్ చేశారు. విద్య ఉద్యోగం వ్యాపారం రాజకీయ రంగాల్లో మేమెంతో మాకంత జనాభా దామాషాగా బడ్జెట్ కేటాయింపులు చేయాలని సమావేశం తీర్మానించింది. రాజ్యాధికారంలో వాటా దక్కాలి జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న చేనేతల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. చేనేతులందరూ ఐకమత్యంగా సమస్యలపై పోరాటం చేసేందుకు జిల్లా కమిటీ ద్వారా అధికారులు,ప్రజాప్రతినిధులను కలిసి ప్రాతినిధ్యం చేయాలని తీర్మానం చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ అధ్యక్షులు భవనగిరి మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా నందం శ్రీనివాసులు, కోశాధికారిగా తిరుపతి పద్మనాభం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంల కేవీ శేషయ్య మన్నె ముద్దు శ్రీనివాసులు ఎస్.వెంకట సురేష్పాపకుమారస్వామి, ఊకోటిలక్ష్మీనారాయణ, గుత్తి త్యాగరాజు, పల్లా మాలకొండయ్య కవర్తపు చంద్రశేఖర్ ,కోడిపల్లి రాజా తుమ్మా రవి, మక్తలనరేంద్ర, చల్ల నరసయ్య, పముజుల హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో క్రింది తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. జిల్లాలో చేనేతలకు కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం కేటాయించి,ప్రభుత్వమే నిర్మాణం చేయాలి. చేనేత కార్మికులకు రెండు లక్షల రూపాయలు ముద్రా రుణాలను లక్ష రూపాయల సబ్సిడీతో అందజేయాలి. 50 సంవత్సరాల పూర్తి చేసుకున్న చేనేత కార్మికులకు ప్రస్తుతం పనితో సంబంధం లేకుండా వృత్తి పెన్షన్లు మంజూరు చేయాలి. చేనేత ఉత్పత్తులపై ముడి సరుకులపై జిఎస్టిని ఎత్తివేయాలి. విదేశీ విద్య కొరకు చేనేత విద్యార్థులకు ప్రత్యేక నిధులు కేటాయించాలి .ప్రతి నియోజకవర్గ కేంద్రంగా చేనేతలకు వనరుల కేంద్రం ఏర్పాటు చేసి తద్వారా నూలు సరఫరా చేసి తయారుచేసిన వస్త్రాలు కొనుగోలు చేయాలి.జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలు, నామినేటెడ్ కార్పొరేషన్ లో చేనేతలకు మెరుగైన పదవులు కేటాయించాలి. నెల్లూరు జిల్లాలోని ఆప్కో సంబంధించిన స్థలమునందు చేనేతల మార్కెటింగ్ కొరకు, చేనేతల సామాజిక వర్గాల సంక్షేమానికి స్థలం కేటాయించాలి. మగ్గం వేసే ప్రతి నేత కార్మికునికి 300 యూనిట్లు సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అందించాలి చేనేత సొసైటీ మార్చి మగ్గం వేసే ప్రతి ఒక్కరు కార్మికులకి సభ్యత్వం కలిగించే ఆప్కో ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్.అన్ని ప్రభుత్వ డిపార్ట్మెంట్లోనూ, పాఠశాలల్లోనూ చేనేత మగ్గంపై తయారుచేసిన వస్త్రాలను వినియోగించాలి నిర్వహించారు. చేనేత "నేతన్న నేస్తం" పథకాన్ని చేనేత అనుబంధం గుర్తులు వారికి షెడ్డుకార్మికులకు వర్తింపచేయాలి

ఆర్టీసి డ్రైవర్‌పై దాడిని ఖండిస్తూ డిపోలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

విశాలాంధ్ర -రాపూరు : కావాలి ఆర్టీసి డ్రైవర్‌పై దాడికి నిరసనగా రాపూరు ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయుఏ నల్లబ్యాడ్జీలు ధ రించి గెట్ మీటింగ్ నిర్వహించ డం జరిగిందని నేషనల్ మజ్దూ ర్ యూనియన్ సెక్రటరి ఏవి ర మణయ్య తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేర కు ఈరోజు 26వ తేది కావలిలో ఆర్టీసి డ్రైవర్ పై దాడికి నిరసనగా రాపూరు డిపోలో నల్లబ్యాడ్జి లు ధరించి గేట్ మీటింగ్ పెట్టడమైనదని,కావలి పట్టణంలో రోడ్డుకు అడ్డంగా వున్న కారుప్రక్కన పెట్టుకోమని హారన్ కొట్టారు. దీంతో సుమారు 14మంది వచ్చి ఆర్టీసి డ్రైవర్‌ను బస్ నుండి క్రిందికి లాగి విచక్షణారహితంగా కొట్టి కాళ్ళతో తన్ని అడ్డువచ్చిన మరొక డ్రైవరును కూడా కొట్టారు. వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. వారి మీద అటెమ్ట్ మర్డర్ కేసు నమోదుచేయ్యాలన్నారు. కండక్టర్స్‌కు డ్రైవర్స్‌కు రక్షణ కల్పించాలని, పోలీస్‌లకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఇలాంటి దాడులు మళ్ళీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ కెవెస్ వాసులు మాట్లాడులూ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ దాడి దుర్మార్గమని ఖండించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కె.నరసయ్య, కె సుధాకర్ ఏవి బాబు, ఎన్.ఈశ్వరయ్య, లక్ష్మయ్య అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

జీవితసాఫల్య పురస్కారం అందుకున్న మురళీమోహన్ రాజు

విశాలాంధ్ర- అల్లూరు : ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పాండిచ్చేరిలోని శెన్ బాగ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో జాతీయ స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన సమాజ సేవకులకు జీవిత సాఫల్య పురస్కార ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలం గోగులపల్లికి చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమాజసేవకులు కె.మురళీమోహన్ రాజు చేస్తున్న సేవల్ని గుర్తిస్తూ జీవిత సాఫల్య పురస్కారం పాండిచ్చేరి కేంద్ర కారాగారం జైలు సూపరెండెంట్ వి.భాస్కరన్ చేతుల మీదుగా మురళీమోహన్ రాజు అందుకున్నారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ ఈ అవార్డుతో సమాజం పట్ల నా పైన ఉన్న బాధ్యత ఇంకా పెరిగిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తానని వివరించారు. ఈకార్యక్రమంలో కన్నడ ఫిల్మ్ డైరెక్టర్ రైటర్ డాక్టర్ గుణవంత మంజు సేంద్రియ వ్యవసాయ మోటివేటర్ స్పీకర్ సి.రాజేంద్రన్ కర్ణాటక స్వచ్ఛంద సేవకులు శిలాజ జీవనందన్ ప్రముఖులు టి.శీతలాదేవి, పి.బాలగంగాధరన్, రాజా వేణుగోపాల్ వివిధ రాష్ట్రాల సమాజ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు సింహగర్జనకు..

మర్రిపాడు నూర్ బాషా దూదేకుల కులస్తులు పయనం

విశాలాంధ్ర-మర్రిపాడు : దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ సుభాన్ , షేక్ అల్తాఫ్ ఆధ్వర్యంలో చలో గుంటూరు సింహగర్జన మహాసభకు మర్రిపాడు మండలం నూర్ బాషా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా సమక్షంలో అధికసంఖ్యలో దూదేకుల ముస్లిం సోదరులు బయలు దేరారు. చట్టసభలో దూదేకుల కులస్తులకు స్థానం కల్పించి సముచిత స్థానం కల్పించాలని ఉద్దేశంతో గుంటూరు సింహగర్జన మహాసభకు హాజరుకావడం జరిగిందని తెలిపారు.నూర్ బాషా దూదేకుల కులస్తులు పట్ల చిన్నచూపు చూస్తున్న వారికి ఈ సింహగర్జనతో దూదేకుల బలం ఏంటో చూస్తారని ఈ సందర్భంగా జిల్లా నూర్ బాషా దూదేకుల యూత్ అధ్యక్షులు షేక్ సుభాన్ తెలియజేసారు. మండల నూర్ బాషా దూదేకుల అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ దూదేకుల కులస్తులు రాష్టంలో 20 లక్షలు ఉన్నారన్నారు. జనాభా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు దూదేకుల వారికి చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం కల్పించట్లేదని అంతేకాకుండా రాజకీయ పార్టీలు దూదేకుల కులస్థులకు అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని అన్నారు. మైనారిటీ పదవులలో వర్గీకరణ ప్రకారం దూదేకులకు పదవులు ఇవ్వాలన్నారు. బడ్జెటలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.జనాభ ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు చిన్నచూపు తాగదని దూదేకుల వారికి చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం కల్పించి అధికారంలో భాగస్వామ్యం ఇవ్వాలని అన్నారు. మైనారిటీ పదవులలో వర్గీకరణ ప్రకారం ఏ రాజకీయ పార్టీ అయితే నూర్ భాషా దూదేకుల ముస్లిం కులస్తులకు చట్టసభలలో అవకాశం కల్పిస్తుందో ఆ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువత నూర్ బాషా ఉపఅధ్యక్షులు జాహిర్, మహిళా అధ్యక్షులు వహీదా సర్పంచ్ మస్తాన్, ఖాదర్ బాషా, మర్రిపాడు యువత తదితరులు పాల్గొన్నారు.

దొంగల బెడద.. గ్రామస్తుల దడ..దడ

విశాలాంధ్ర- వరికుంటపాడు : మండలంలోని విరువూరు గ్రామంలో మామిళ్ళపల్లి రమణయ్య , రాధమ్మలు వారు నివాసం ఉండే గృహంలో దుకాణం,హెూటల్ నిర్వహిస్తుంటారు. రెండు రోజుల క్రితం వారి కుమారుడికి వివాహం జరిగింది. శనివారం వారి ఇంట్లో దొంగలు పడి బంగారం ,నగదు అపహరించినట్లు వారు తెలిపారు. మామిళ్ళపల్లి రమణయ్య ఫిర్యాదు మేరకు వరికుంటపాడు మండల పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా విరువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామాల్లో దొంగల బెడద ఎక్కువగా ఉందని, గండిపాలెంలోని ఏటీఎంలో కూడా చోరీకి దొంగలు విఫలయత్నం చేశారని అన్నారు. పోలీసులు రాత్రి వేళల్లో అన్ని గ్రామాల్లో గస్తీ నిర్వహించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఇటు కలుషితం..అటు కల్తీమయం..!

పాలు నీళ్లు అన్నిట్లోనూ మాయు
కరువైన అధికారుల పర్యవేక్షణ
దోపిడీకిగురవుతున్నవినియోగదారులు

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: గాలి నీరు ఆహారం అంతా కలుషితం. చివరికి చిన్న పిల్లలు తాగే పాలు కూడా పతి కారణంగా విషం గా మారుతున్నాయి ఈ పరిస్థితి నుంచి ప్రజానీకాన్ని ఎవరు రక్షిస్తారు బతకడం కోసం తినాలా ప్రాణాల మీదకు తెచ్చుకునేందుకు తినాలా అన్న ప్రశ్న వెంటాడుతుంది. ఈ మధ్యకాలంలో కృత్రిమ పాలు తయారుచేసి చిన్నపిల్లల ఆరోగ్యంతో ఆడుకుంటున్నాయి. ఇక నిత్యవసర వస్తువుల విషయంలో చెప్పనక్కర్లేదు. కల్తీ లేని వస్తువు అంటే లేదని చెప్పడంలో సందేహం లేదు. ఒక వస్తువును నాలుగు రకాలుగా పెట్టి వాటిని గ్రేడ్లుగా విభజించి డబ్బులు దండుకుంటున్నారు. వీటిలో మంచి గ్రేడ్‌లో కల్తీ లేదను కోవడం పొరపాటే.. వీటిపై నియంత్రణ పూర్తిగా కొరవడింది. తనిఖీలు చేసే అధికారులు కరువయ్యారు. అప్పుడప్పుడు మేము పనిచేస్తున్నామని చెప్పుకోవడానికి చిన్నచిన్న దుకాణాల్లో తనిఖీ చేసి మామా అనిపిస్తున్నారు. తింటే అనారోగ్యం.. తినకుండా ఉంటే నీరసం.. ఆరోగ్యం కోసం వైద్యులు సిఫారసు చేసే ప్రతీదీ కల్తీనే.. బియ్యం నుంచి నెయ్యి దాకా.. పాలు మొదలు తేనె వరకు కల్తీనే.. చివరకు మంచినీరు కూడా మోసమే. మినరల్ వాటర్ అంటూ పంచాయతీ నీళ్లు నింపుతున్నారు. ఏ దుకాణంలో సరుకులు కొందామన్న అన్నింటిలో కనీసం మూడు నాలుగు రకాలు ఉన్నాయి. ఏదీ చూసినా కల్తీ కల్తీ కల్తీ.. ఇక పోతే నూనెలు చూస్తే.. పామాయిల్, రిఫండ్ ఆయిల్ బ్రాండ్లకే పరిమితం. అన్నీ కల్తీనే చివరకు కిస్ మిస్, ఎండు ద్రాక్ష, అంజూర ఇలా డ్రై ఫ్రూట్స్‌లో కూడా అంతా గందరగోళం. ఇక నిత్యం వాడే టీ పొడిలో భారీ కల్తీ జరుగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఏది కల్తీ ఏది అసలు అని ఎవరు నిర్ధారించలేకపోతున్నారు. పర్యవేక్షణ శూన్యం.. తనిఖీలు లేవు.. ధరలపై పర్యవేక్షణకు సిబ్బంది లేదనే సాకుతో మున్సిపల్‌లో శాంపిల్స్ తీయడం లేదు. చెప్పిన ధర ఇచ్చిన కొన్ని దుకాణాలలో నకిలీ సరుకులు అమ్మడం మానలేదు. మోసం జరిగితే ఎవరికి చెప్పుకోవాలి. వినియోగదారులకు అండ ఏది..? ఒక్క షాపులో కూడా ధరల పట్టికలు ఉండవు. ఎమ్మార్పీ ధరలకు పొంతన ఉండదు. ప్రభుత్వం చట్టాలు చేసినా అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి కల్తీ వస్తువులను నివారించి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : :పట్టణంలోని మాచవరం రోడ్డులో వ్యక్తి అనుమానాస్పద మృతి చెందిన సంఘటన కందుకూరులో కలకలం రేపింది. మృతుడు చనిపోయిన పరిసరాలలో బండతో మోదీ చంపినట్లు ఆనవాళ్ళతో పాటు మద్యం సేవించిన ఆనవాళ్లు కూడా ఉన్నాయి. వివరాల్లోకి వెళితే..అల్లూరు మండలం ఆములూరు గ్రామానికి చెందిన దియా వెంకటేశ్వర్లు మాచవరం గ్రామానికి చెందిన 18 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఒక కుమారుడున్నాడు. అయితే వెంకటేశ్వర్లు హమాలీ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. గత కొంత కాలంగా తన మామగారు నివసిస్తున్న కందుకూరులోని కేసరిగుంట కాలనీకి తమ భార్య పిల్లలతో వచ్చి నివాసం ఉంటున్నాడు. అతని భార్య చెప్పిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 7 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లారని తిరిగి రాలేదన్నారు. ఆదివారం ఉదయం శవమై ఉన్నాడని చూసిన వారు తెలిపారని తెలిపింది. అయితే తన భర్త మరణానికి మహదేవపురం గ్రామానికి చెందిన కళ్యాణ్ కారణమని అనుమానం వ్యక్తం చేసింది. డీఎస్పీ రామచంద్ర మాట్లాడుతూ మృతికి గల కారణాలను, మృతుడి భార్య ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామన్నారు. పోలీస్ జాగిలాలను తీసుకొచ్చి హంతకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సంఘటన స్థలానికి సీఐ నసీఫ్ బాషా, ఎస్సై హనీఫ్‌లు చేరుకొని పరిశీలించారు. మృతికి గల కారణాలను త్వరలోనే చేధిస్తామన్నారు.

రక్తదానమే పోలీస్ అమరవీరులకు సరైన నివాళి

విశాలాంధ్ర - కావలి : విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు రక్తదానమే సరైన నివాళి అని కావలి ఆర్డీవో వి కె శీనానాయక్ పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆర్డీవో ప్రారంభించడంతో పాటు స్వయంగా రక్తదానం చేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉద్యోగులతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రక్తదానం చేసారు. ఒకటవ పట్టణ సి.ఐ. శ్రీనివాసరావు, రెండవ పట్టణ సి.ఐ. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో ఉదయగిరి నియోజకవర్గ కాపు సంక్షేమ సమావేశం

విశాలాంధ్ర-జలదంకి : కాపు సంక్షేమ సేన ఉదయగిరి నియోజకవర్గం కార్యవర్గ సమావేశం ఆదివారం జలదంకి మండలం జలదంకి గ్రామంలో ఉదయగిరి కెఎస్ఎస్ నియోజకవర్గం ప్రెసిడెంట్ "నిమ్మలపల్లి రామ చైతన్య" ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి గునుకుల కిషోర్, కెఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు సుధా మాధవ్, ఆత్మకూరు జనసేన పార్టీ అధ్యక్షులు నలిశెట్టి శ్రీధర్, కావలి జనసేన పార్టీ అధ్యక్షులు ఆలహరి సుధాకర్, కెఎస్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్, కావలి కెఎస్ఎస్ ప్రెసిడెంట్ సాధు శ్రీధర్, కావలి టౌన్ జనసేన ప్రెసిడెంట్ పొబ్బ సాయి, ఆకుల వెంకట్, కమతం శ్రీనివాసులు, అన్ని నియోజకవర్గాల కాపు సంక్షేమ సేన, జనసేన కార్యవర్గ సభ్యులు పాల్గొని విజయవంతం చేసారు.

11మందిబాధితులకు

సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తీవ్ర అనారోగ్యాలకు సంబంధించిన వ్యాధిగ్రస్తులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి బాధితులకు అందించారు. ఆదివారం నెల్లూరు నగరంలోని ఎంపీ ఆదాల కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వివిధ వ్యాధులతో బాధపడుతున్న 11 మందికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి రూ.18.50 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి, నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, స్వర్ణ వెంకయ్య, వేలూరు శివ, సునీల్ రెడ్డి,అశోక్ కుమార్,విజయలక్ష్మి, మొయిల్లా సురేష్ రెడ్డి, ఒట్టూరు సుధాకర్ యాదవ్, పొట్లూరి జయవర్ధన్, కువ్వాకొలు బాబ్జి పాల్గొన్నారు.

వర్ణలిపికి ఉత్తమ కవిత్వ వార్షిక పురస్కారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : డాక్టర్ పెరుగు రామకృష్ణ 2022లో వెలువరించిన తొమ్మిదవ తాజా కవితా సంపుటికి స్మారకవార్షిక కవితా పురస్కారం లభించనుంది. ఒంగోలుకు చెందిన ప్రముఖ పద్యకవి, సాహిత్యవేత్త డాక్టర్ మల్లవరపు రాజేశ్వర రావు స్మారక కవితా పురస్కారాలకు 12 గ్రంథాలు ఎంపిక కాగా వాటిలో వర్ణలిపి ఒకటి జానుడి మల్లవరపు జాన్ మధుర సాహిత్య భారతి సంస్థల ఆధ్వర్యంలో బందర్ రోడ్‌లోని బాలోత్సవ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఎంఎల్సి డొక్కా మాణిక్య వరప్రసాద్ నగదు బహుమతి జ్ఞాపిక శాలువలతో ఘనంగా సత్కరిస్తారు. మల్లవరపు రాజేశ్వర రావు స్మారక ఉపన్యాసం డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి చేయనున్నారు. వర్ణలిపియిప్పటికే అంతర్జాతీయ స్థాయిలో గోల్డెన్ బుక్ అవార్డ్ అందుకుని వుంది. ఈ సందర్భంగా అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణను పలువురు కవులు అభినందనలు తెలియచేశారు.

రేపు జరిగే రైతుసదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ (అపోలో హిస్పిటల్ ఎదురు)లో ఈనెల 31న అఖిలపక్ష రైతు సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ మాజీ పార్లమెంటు సభ్యులు, మాజీ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి వడ్డేశోభనాద్రీశ్వరరావు, రాష్ట్రఅఖిల పక్ష రైతు సంఘం రాష్ట్ర నాయుకులు పలువురు పాల్గొంటారు. జిల్లాసంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సులో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేసే సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు చేయలేదు. వాటి అమలుకు వత్తిడి తెచ్చేందుకు దేశమంతా రాష్ట్రాలలోని రాజ భవన్‌ల ముందు నవంబర్ 28,29 తేదీలలో రెండు రోజుల పాటు ధర్నాలు చేయమని కేంద్ర సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు ఇచ్చింది. ఆ పిలుపు జయప్రదం చేసేందుకు రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు జిల్లాలోని రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు భాద్యులు పాల్గొని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్ కోటిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-లింగసముద్రం : మం డల పరిధిలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో ఉప్పు టేరు నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. పక్కా సమాచారంతో ఎస్సై బాజీ బాబు తన సిబ్బందితో కాపు కాసి ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్‌తో సహా పోలీస్ స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేశారు.

కావలి డివిజన్ బీసీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని వైట్ హౌస్ సమావేశ మందిరంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం కావలి డివిజన్ బీసీ సంక్షేమ సంఘ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కావలి డివిజన్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా వట్టికాళ్ళ సుధీర్ కుమార్ యాదవ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఉరిటీ గోవిందు, ప్రధాన కార్యదర్శిగా చిన్ని ప్రసాదు, ఉపాధ్యక్షులు గా మల్లిబోయిన మధుబాబు యాదవ్, చిరుమామిళ్ల ప్రసాదు, కార్యదర్శిగా దాసరి లోకేష్, లీగల్ అడ్వైజర్ గా పోలేపల్లి శ్రీనివాసులును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య యాదవ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో బీసీలకు జనాభా ప్రతిపాదికన ఎమ్మెల్యే సీట్లను కేటాయించాలని, జిల్లాకు మూడు సీట్లను కేటాయించాలని కోరారు. అనంతరం కావలి డివిజన్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వట్టికాళ్ళ సుధీర్ బాబు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే కావాలని అభిమానుల పూజలు

విశాలాంధ్ర - కావలి : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నియోజవర్గ ఎమ్మెల్యే కావాలని కోరుతూ విష్ణువర్ధన్ రెడ్డి అభిమానులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురిణి గ్రామ ఎంపీటీసీ దిలీప్ గ్రామంలోని అమ్మవారికి పొంగళ్ళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు, అభిమానులు అనంతరాజు కృష్ణంరాజు, డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవి రెడ్డి దశరథ రామిరెడ్డి, గోనల గోపాల్ రెడ్డి, ఎరటపల్లి శేఖర్ రెడ్డి, అనుముల శెట్టి శివ, పాలవల్లి పద్మనాభ రెడ్డి, పూనూరు మురళీధర్ రెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, దద్దాల ప్రభాకర్ గౌడ్, యల్లవరపు హరిప్రసాద్, పప్పు సుధాకర్, తలారి వెంకయ్య, శరత్ చంద్రారెడ్డి, మిరియాల వెంకటేశ్వర్ రెడ్డి, మాధవరావు, బాలు రెడ్డి, కె. గోపికృష్ణ, అప్పల కళ్యాణ్ చక్రవర్తి, మల్లికార్జున్ చౌదరి, తారక్ రెడ్డి, కోడూరు సాధక్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, పూదూరు శ్రీనయ్య, వెంకయ్య, గోగునపల్లి మురళి, తిప్పవరపు ప్రభాకర్ రెడ్డి, ముంత రమేష్, పెనుమల్లి ప్రతాప్ రెడ్డి, జానకిరామ్, సుధాకర్, బోళ్ల సుధాకర్, వి.అన్వేష్ కుమార్, సింగపేట చంద్రారెడ్డి, హరి సింగపేట, దంపూర్ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒకరి రక్తంతో మూడు ప్రాణాలను కాపాడవచ్చు

రక్తదాన ప్రేరేపకులకు రెడ్ క్రాస్ సత్కారం

విశాలాంధ్ర - కావలి : ఒకరి రక్తంతో మూడు ప్రాణాలను కాపాడవచ్చని, ఒక రక్తదాన శిబిరం నిర్వహణ ద్వారా వందలాది ప్రాణాలకు భరోసా కల్పించవచ్చని రెడ్ క్రాస్ రక్త కేంద్రాల రాష్ట్ర సమన్వయాధికారి బివియస్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రెడ్ క్రాస్ భవనంలో జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భంగా రక్తదాన ప్రేరేపకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం సేవలు రాష్ట్రంలోని పలు నగరాలకు ధీటుగా ఉన్నాయని అన్నారు. ఇటీవల కావలిలో టీం సేవియర్స్ నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం రాష్టంలో గుర్తింపు పొందిందని అన్నారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో, రెడ్ క్రాస్ అధ్యక్షులు వి.కె శీనానాయక్ మాట్లాడుతూ రక్తసేకరణ, విపత్తు నిర్వహణలో రెడ్ క్రాస్ కావలి శాఖ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. కావలి రెడ్ క్రాస్ సేవలను విస్తరిస్తామని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో రక్తకేంద్రాన్ని ఆధునీకరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీం సేవియర్స్, అభయం, పవన్ కళ్యాణ్ ఫాన్స్, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆర్టీసీ, రెవిన్యూ శాఖలు, పలు విద్యాసంస్థల నిర్వాహకులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జీ శ్రావణ్ కుమార్, తహసీల్దార్ మాధవరెడ్డి, ఆర్టీసీ డియం రాపూరు శ్రీనివాసులు, మాజీ మున్సిపల్ చైర్మన్ యస్ శ్రీనివాసకిరణ్, రెడ్ క్రాస్ ప్రతినిధులు దామిశెట్టి సుధీర్ నాయుడు, గంధం ప్రసన్నాంజనేయులు, కలికి శ్రీహరిరెడ్డి, దగదర్తి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు తాళ్లూరి ప్రసాద్ నాయుడు, ప్రణీత్, అభయం శ్రీవాణి, యం.వి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో అట్టహాసంగా లేఅవుట్ ప్రారంభం

విశాలాంధ్ర - మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు పిడూరు రోడ్డులో ఆదివారం పిడూరు మాజీ సర్పంచ్ వైకాపా సీనియర్ నాయకులు మన్నెమాల సాయి మోహన్ రెడ్డి చేతులు మీదుగా ఎస్బిటి ఫామ్ లేబెట్ ను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సరసమైన ధరలకే ప్లాట్లు అమ్మబడును అంటూ కార్యక్రమం ఏర్పాటు చేశారు. నెల్లూరు వారిచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకుని సందడి చేశారు.నెల్లూరు, మనుబోలు, గూడూరు చుట్టుపక్క ప్రాంతాల నుండి రియల్ ఎస్టేట్ దారులు పెద్ద ఎత్తున విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. లేబెట్ యజమాని ముజీబ్ అన్ని రకాల హంగులు మౌలిక వసతులతో లేఅవుట్ ను ఏర్పాటు చేశామని ,రియల్ వ్యాపారులకు వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమం విజయవంతంగా సాగింది. విలువైన ప్లాట్ల కొనుగోలుకు రియల్ వ్యాపారస్తులు ఏగపడ్డారు. ఈ కార్యక్రమంలో ముంగర రవీందర్ రెడ్డి, కోటేశ్వరరావు గౌడ్, పెద్ద ఎత్తున రియల్ వ్యాపారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జైలులో చంద్రబాబు ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తున్నారు

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని మన్నెంగోపాల కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర హాజరయ్యారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నవంబరు 1 నుండి ప్రారంభించి 45 రోజుల్లో పూర్తి చెయ్యాలని, ప్రతి బూతులో ఉన్న స్థానిక సమస్యలు, వైసీపీ అవినీతి గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. టిడిపి మేనిఫెస్టోని ఇంటింటికి వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను వారికి అందించాలని, అలాగే వారి సమాచారాన్ని టెలిగ్రామ్ బాట్ లో పొందుపరచాలన్నారు. రోజుకు కనీసం 10 భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు చెయ్యాలని, టెలిగ్రామ్ బాట్లో భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్ల నమోదు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రోసెస్ లో కూడా అప్రమత్తంగా ఉండి, కొత్త ఓట్లను చేర్చడంలో గానీ, డిలీట్ చేసేదాంట్లో గానీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి బూతులో కుటుంబ సాధికార సారథులను నియమించాలన్నారు. మండల పార్టీ కన్వీనర్లకు, క్లస్టర్ ఇంచార్జీలకు, యూనిట్ ఇంచార్జీలకు,బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్లకు, నాయకులకు, కార్యకర్తలకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, సైకో అరాచకాలను తెలుగుదేశం పార్టీ నాయకులకు వివరించారు. చంద్రబాబును జైల్లో ఇబ్బందులకు గురి చేస్తూ, ఆయన ఆరోగ్యాన్ని క్షీణింప చేస్తున్నారని, ఆయన ఆరోగ్య పరిస్థితి బులెటన్ ని కూడా ప్రజలకు తెలియజేయడం లేదని అన్నారు. తదుపరి చంద్రబాబుకి వేసిన సంకెళ్లు బద్దలు కావాలంటూ "నిజం గెలవాలి" అనే కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరూ కళ్ళకు గంతలు కట్టుకొని "నిజం గెలవాలి" అని గట్టిగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల పార్టీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ, అనుబంధ సంఘాల, గ్రామ, వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అరాచక వైసీపీకి త్వరలో చరమగీతం

నెల్లూరులో అభివృద్ధి ప్రదాతకు,ఒక రౌడీకి మధ్య పోటీ.. మాజీ మంత్రి నారాయణ ఉద్ఘాటన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు నగరంలోని 16వ డివిజన్‌లో మాజీ మంత్రి నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పర్యటించారు. డివిజన్‌లోనిగుర్రాలమడుగుసంఘంలో అడుగడుగునా వారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. ప్రజలందరినీ వారిద్దరు ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడుగుతూ ముందుకు కదిలారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజలు వారికి ఏకరువుపెట్టుకున్నారు. పెరిగిన ధరలతో అల్లాడుతున్నామని నారాయణ, కోటంరెడ్డిల ఎదుట ప్రజలు వాపోయారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో విపరీతంగా పెరిగిన ధరలతో ప్రజలను ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరాచకపాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రజలందరీ ఆశీర్వదంతో 2024 తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తుందని ఘంటాపథంగా చెప్పారు. అక్రమంగా అరెస్ట్ చేయించిన చంద్రబాబు కడిగిన ముత్యంలా త్వరలో బయటకు వస్తారని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నెల్లూరులో జరిగే ఎన్నికలు ఒక రౌడీకి, ఒక అభివృద్ధి ప్రధాతకు మధ్య జరగనున్నాయన్నారు. వైసిపి ఒత్తిడి తట్టుకోలేక అధికారులు నెల్లూరు వదిలి వెళ్లిపోవాలనే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారన కానీ బాబు దృఢ సంకల్పంతో బలమైన నమ్మకంతో ఉన్నారన్నారు. 2024లో మాజీ మంత్రి నారాయణ బ్రహ్మాండమైన మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,16వ డివిజన్ టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సభ్యులు సమావేశం ఆదివారం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా డీసీసీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ.తనను నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మూడవ సారి నియమించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి మరియు అందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సహకరించిన నెల్లూరు జిల్లా డీసీసీ కమిటీసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడిన సభ్యులకు అభినందనలు తెలిపారు.అలాగే రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపును లక్ష్యంగా చేసుకుని జిల్లాలో ప్రతీ నియోజకవర్గ పరిధిలోని అన్నీ మండలాలు గ్రామాల్లో పర్యటించి ఓటర్లను చైతన్యవంతులుగా చేసి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని అన్నీ నియోజకవర్గ ఇన్చార్జీలకు,అనుబంధ సంఘాల చైర్మన్లకు మండలాధ్యకులకు దిశానిర్దేశం చేశారు.క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్కరూ ప్రజా సమస్యలపై ఐక్యమత్యంగా పోరాడాలని ప్రతిగా అధికారులు,ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు పరిష్కార చర్యలు చేపట్టేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని అవసరమైతే నిరసన ప్రదర్శనలు ప్రదర్శించడానికి కూడా సిద్ధంగా ఉండాలని సూచించారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనం ప్రారంభం అయ్యిందని, బీజేపీ నిరంకుశ పాలనకు ప్రతిఫలంగా ఇప్పటికే పలు రాష్ట్రాల్లో పూర్తిగా బీజేపీ విఫలమైందని, మనస్ఫూర్తిగా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని అందుకు తాజాగా కర్నాటక రాష్ట్ర ఎన్నికలే ఉదాహరణగా నిలిచాయని హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ పోకడకు,అబద్ధాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచేందుకు ప్రజల మాటల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా గెలుస్తుందని చర్చించుకోవడమే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ముందోస్తు శుభసూచికంగా ఉందని జోస్యం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కీలకమైన పాత్ర పోషించేలా ప్రతీ ఒక్కరూ డీసీసీ ఆదేశాలను గౌరవిస్తూ క్రమశిక్షణ ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు..ప్రత్యేకించి మన జిల్లాలో అధికార పార్టీ నాయకులు యథేచ్ఛగా అక్రమంగా మినరల్స్, గ్రావెల్, ఇసుక అలాగే క్వార్ట్జ్ మైనింగ్ మరియు అక్రమంగా రవాణా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంతో కాలంగా దీనావస్థలో ఉన్న క్వార్ట్జ్ మైనింగ్లో అనూహ్యంగా మార్పులు ఎలాగ రూపు సంతరించుకుని డిమాండ్ పెరిగిందో అని అస్సలు మైనింగ్ లీజులు ఎవరెవరు ఫోర్స్లో ఉన్నారో సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు..ఈ అక్రమ మైనింగ్ వెనుక ఉన్న వారు ఎంతటి వారైనా వారిపై తక్షణమే జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా సామాన్య ప్రజలపై దౌర్జన్యాలకు దోపిడీలకు దాడులకు పాల్పడుతున్నారని దీని వల్ల ప్రజలకు శాంతి భద్రతలకు ఆటంకాలు ఉత్పన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్ రెడ్డి వారసుడిగా రాష్ట్రంలో రామ రాజ్యాన్ని తీసుకువస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రజలు తనని ముఖ్యమంత్రిగా గెలిపిస్తే ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యేక హోదా సాధిస్తానని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత కేసుల భయంతో రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి ప్రస్తుతం బీజేపీ మోడీ పాదాలు మ్రొక్కుతూ పరదాల మధ్యన బ్రతుకుతూ రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చాడని ఇది సిగ్గు చేటని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో వైసీపీ దేశంలో బీజేపీ ప్రభుత్వాలు ప్రజలకు మంచి పరిపాలన అందిస్తామని అబద్ధాలు మోసపు మాటలతో నమ్మించి అధికారంలోకి వచ్చి పూర్తిగా విఫలమైయ్యాయని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా భయపడకుండా ప్రజల పక్షాన నిలబడి దేశంలో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మంచి పరిపాలన అందించేలా ప్రభుత్వాన్ని పాలకులను ప్రశ్నించి పోరాడి సాధించేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి అత్యధిక ఓట్లతో తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు సమన్వయ కమిటీ సభ్యులు ఇతర కాంగ్రెస్ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పై కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు సీవీ.శేషారెడ్డి, ఉడతా.వెంకట్రావు,పీసీసీ అధికార ప్రతినిధి లేళ్ళపల్లి.సురేష్ బాబు,డీసీసీ ఉపాధ్యక్షులు తలారి.బాల సుధాకర్,గోపాల్ రెడ్డి,నియోజకవర్గ ఇన్చార్జీలు షేక్.ఫయాజ్,చింతల.వెంకట్రావు,దుద్దుకూరు.రమేష్ నాయుడు,కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏటూరి.శ్రీనువాసులు రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్, మైనార్టీ అధ్యక్షుడు షేక్.అల్లావుద్దీన్,మహిళా అధ్యక్షురాలు అన్నం.లతా,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వణ్ణం.నాగరాజు, ఎన్. యెస్.యు.ఐ.అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి. రాజేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : పట్టణంలోని వెంగమాంబ ఫంక్షన్ హాల్ వద్ద డిఎస్పి రామచంద్ర ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి అధిక సంఖ్యలో పోలీసులు, యువత పాల్గొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి రామచంద్ర మాట్లాడుతూ తమ ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా ప్రజల శాంతి భద్రతల కోసం పనిచేసే అమరులైన పోలీసులు జనాల హృదయాలలో అమరులై ఉంటారన్నారు. పోలీస్ తన కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించినప్పుడు ప్రజల నుండి వచ్చే అభినం దనలే వారికి నిజమైన అవార్డులన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ఐదు మండలాల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

31న ఘనంగా ఏఐటీయుసి ఆవిర్భావ దినోత్సవం

ఏఐటి యుసి డిప్యూటీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటసుబ్బయ్య

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు:ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరులోని సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీన ఏఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లావ్యాప్తంగా నిర్వహించాలన్నారు.వాడవాడల్లో ఏఐటీయూసి పథకాలను ఎగురవేయాలన్నారు. ఏఐటీయూసీ విశిష్టతను తెలియజేసే విధంగా విస్తృతంగా ప్రచారం చేపట్టాలని ఆయన అన్నారు. భారతదేశంలో కార్మిక పక్షాన పోరాటం చేస్తున్న అత్యంత పెద్ద కార్మిక సంఘం ఏదైనా ఉందంటే అది ఏఐటీయూసీ అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. రానున్న ఎన్నికలలో బిజెపిని వైసీపీని తరిమి కొట్టాలన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య సహాయ కార్యదర్శి మాలకొండయ్య ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ కార్యక్రమాలపై వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ముక్తియా నాతోపాటు మున్సిపల్ పలువులు మున్సిపల్ వర్కర్లు ఇతర అనుబంధం సంఘాల నాయకులు పాల్గొన్నారు . నెల్లూరు నగరంలో రేబాల వీధిలోని ఏఐటిసి కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన నిర్వహించి నగరంలో ఏఐటిసి పథకాలను ఎగిరివేయాలని తీర్మానం చేసినట్లు జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ తెలియజేశారు.

పందలపాడులో "కళ్ళుతెరిపిద్దాం" కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేయడాన్ని నిరసిస్తూ నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా "కళ్ళు తెరిపిద్దాం" (జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి) అనే స్లోగన్‌తో కందుకూరు మండలం, పందలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పందలపాడు గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, బూత్ కన్వీనర్ వర్ల రాజేష్ బాబు, వర్ల అబ్రహం, గౌడపేరు బాలకృష్ణ, వర్ల పేతురు, గోచిపాతల రూబేను, వర్ల రాజా, వర్ల టార్జన్, వర్ల లెనిన్, తగరం సన్నీ, గోచిపాతల జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్ఫీ ఫౌండేషన్ అంటే రక్తదానమే గుర్తుకొస్తుంది..ఆయుఖాన్ పఠాన్

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ఐఎఫ్ఫీ ఫౌండేషన్ అంటే గుర్తు రావాల్సిన మొదటి విషయం రక్తదానమేనని ఐఎఫ్ఫీ ఫౌండేషన్ సభ్యులు ఆయుబ్ ఖాన్ పఠాన్ అన్నారు. పోలీసుల అమరవీ రుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని 26వ సారి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మెగా రక్తదాన శిబిరంలో నాతో పాటు నా మిత్రులు షేక్ అఫీజ్, ఫరీద్, జబిలా తదితరులు కూడా రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్త దానం పై అవగాహన కల్పించి, అపోహలు తొలగించడానికి నా ప్రయత్నం అని అన్నారు. అలాంటి అవకాశం ఉన్న ప్రతి చోట నేను వుంటానని, నాతో ఈ ప్రయాణంలో 20 మంది నాకు తోడున్నారన్నారు. 26 సార్లు రక్తదానం చేసిన పోలీసు అధికారులు అభినందించారు.

కళ్ళకు గంతులు కట్టుకొని "కళ్ళు తెరిపిద్దాం"

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: 16వ డివిజన్లో కళ్ళకు గంతులు కట్టుకొని "కళ్ళు తెరిపిద్దాం" కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి నేతలు..ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ మంత్రి పొంగూరు నారాయణ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.కుట్ర పూరితంగానే చంద్రబాబు నాయుడు అరెస్ట్ చేశారు అంటూ సీఎం జగన్కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు.. 14 నెలలు జైల్లో చెప్పకూడు తిన్న జగన్మోహన్ రెడ్డికి మరోసారి చిప్పకూడు తినిపిస్తామని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా. టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన నెతలు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

న్యాయం జరగాలి - నిజం గెలవాలి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా, తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నిజం గెలవాలి కార్యక్రమాన్ని, కందుకూరులో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావుతో పాటు పార్టీ నాయకులందరూ కళ్ళకు గంతలు కట్టుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం ఎదుట రోడ్డుపై నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. న్యాయం కావాలి, నిజం గెలవాలి, సైకో ముఖ్యమంత్రి డౌన్ డౌన్, చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో చంద్రబాబు నాయుడు ఎప్పుడూ తప్పు చేయలేదని, రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదని గ్రహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయనను అక్రమంగా జైలుకు పంపారని అన్నారు. చంద్రబాబుకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ, ఆయన పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. స్కిన్ డెవలప్మెంట్ కేసులో ఇప్పటివరకు ఒక్క ఆధారం కూడా చూపలేకపోవడం జగన్మోహన్ రెడ్డి సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. చంద్రబాబు గారు జైలులో ఉన్నప్పటికీ నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తున్నారని, అలాంటి నాయకుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు గొప్ప వరమని నాగేశ్వరరావు అన్నారు. తిరిగి ఆయనను ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం బాగుపడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పార్టీ నాయకులు నాదెళ్ల వెంకట సుబ్బారావు, చిలకపాటి మధు, షేక్ రఫీ, వద్దేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు, గుళ్ళా సుధాకర్, కూనం నరేంద్ర, రావి వెంకటేశ్వర్లు, రెబ్బవరపు మాల్యాద్రి, షేక్ మున్నా, పొడపాటి మహేష్, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, ముప్పవరపు వేణు, పులి నాగరాజు, కొత్తూరి వెంకట సుధాకర్, కోటపూరి శ్రీను, కల్లూరి శైలజ, కంసాని మయూరి, మల్లవరపు సీత, మచ్చా మనోహర్, భవనాసి వెంకటేశ్వర్లు, షేక్ మమ్ముషా, ఉన్నం కృష్ణమోహన్,

గుర్రం మల్లికార్జున, బద్దిపూడి శిఖామణి, జియావుద్దీన్, మాబాషా తదితరులు పాల్గొన్నారు.